క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని మళ్లీ ఆశీర్వదించండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని అభ్యర్థిస్తున్న వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్

గుంతకల్లుటౌన్: వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వైవీఆర్ కుమార్తె, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ కేవీ నాగరత్న, మున్సిపల్ వీసీ మైమూన్‌తో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్‌లు కేవీ వాసు, మార్కెట్ వెంకటేష్, బ్రహ్మ, సురేంద్ర, బావన్న, మాజీ కౌన్సిలర్ పాండురంగ, పార్టీ నాయకులు రమేష్, సుబ్బరాయుడు, అంజి, లోకేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం



కోనుప్పలపాడులో ప్రచారం చేసున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

తాడిపత్రిరూరల్/యాడికి: సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. తాడిపత్రి పట్టణంలోని 34వ వార్డులో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఆయన యాడికి మండలం కోన ఉప్పలపాడులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సీజేఎస్ కన్వీనర్ శివ ప్రసాద్, నాయకులు భోగాతి బ్రహ్మానంద రెడ్డి, కోనా జగదీశ్వర రెడ్డి, కోనా వెంకటశివారెడ్డి, కోనా దేవనాథ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రవికుమార్ రెడ్డి, బాలగంగయ్య, గంగిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



చిక్కేపల్లిలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని చిక్కేపల్లిలో ఆయన పర్యటించారు. సర్పంచు మూల దివ్య, స్థానిక నేతలు రామేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ శంకర్‌నారాయణను అత్యధికమెజారిటీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామూర్తి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, నాయకులు నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, పప్పూరు జనార్దన్ రెడ్డి, పప్పుక గంగరాజు, లాలిశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ముచ్చుకోట యోగీశ్వర్ రెడ్డి, అమ్మలదిన్నె రామచంద్ర పాల్గొన్నారు.

వీరాంజనేయులును గెలిపించండి



నీలాంపల్లిలో ప్రచారం చేస్తున్న రాష్ట్ర నాటక అకాడమి చైర్ పర్సన్ ప్రమీల

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరాంజనేయులును గెలిపించాలని రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రమీల కోరారు. బుక్కరాయసముద్రం మండలంలోని నీలాంపల్లి, కొత్త చెదుళ్ల, రోటరీపురం గ్రామాల్లో వీరాంజినేయులు కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణకు ఓటు వేయాలని కోరారు.

మహిళపై దాడి యత్నం

పామిడి: ఒంటరిగా ఉన్న ఓ దళిత మహిళపై ముగ్గురు వ్యక్తులు కట్టెతో దాడి చేసి చంపే యత్నం చేసిన ఘటన గురువారం సాయంత్రం పామిడి సీఎస్ఐ చర్చిలో చోటుచేసుకుంది. బాధితురాలు రజని అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం సేవించిన సాయి, అతని సోదరుడు రమేష్, తండ్రి గణేష్ కట్టెలతో దాడిచేసి ఆమెను చంపే యత్నం చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు సీఐ ఎం.రాజశేఖర్‌రెడ్డి దర్యాప్తు చేపట్టారు.

పచ్చ కుట్రలకు వృద్ధులు విలవిల!



ఈ వృద్ధురాలి పేరు సుంకమ్మ. తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలోని చిదంబర స్వామి కాలనీలో నివాసం ఉంటోంది. మంచానికే పరిమితమైన ఈమెకు ప్రతి నెలా ఒకటిన వలంటీర్ పింఛన్ సొమ్ము వాలంటీర్ ఇంటి వద్దకే అందజేసేవాడు. కానీ 4వ తేదీ దాటినా పింఛన్ అందని పరిస్థితి. సచివాలయం వద్దకు వెళ్లి పింఛన్ తీసుకోవాలని చెబుతున్నారు. మాలాంటి వారికి ఇబ్బందులు కలిగించడం మూలంగా చంద్రబాబుకు ఒరిగేది ఏముంటుందోనని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మా ఉసురు ఊరికే పోదు చంద్రబాబు అనుభవించక తప్పదు. జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటాం.

- పింఛన్‌దారులపై ఇంత కక్ష ఎందుకు?
- చంద్రబాబుపై పింఛన్‌దారుల ఆక్రోశం

తాడిపత్రి/తాడిపత్రి టౌన్/గుత్తి/పెద్దపప్పూరు/పెద్దవడుగూరు: ఒకటో తేదీ వచ్చిందంటే దివ్యాంగులు, అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులు చిందేవి. తెల్లవారుజామునే వలంటీర్లు ఇంటి ముంగిటకు వచ్చి లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి మరీ పింఛన్ డబ్బులు అందించేవారు. అలాంటి అభాగ్యులకు అండగా ఉండే వలంటీర్లపై చంద్రబాబు, ఆయన వర్గం కక్ష గట్టింది. చంద్రబాబు తరఫు వ్యక్తి ఫిర్యాదు మేరకు వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. దీంతో పింఛన్ సకాలంలో అందక పింఛన్‌దారులు అవస్థలు పడుతున్నారు. తాడిపత్రిలో ఇద్దరు వృద్ధులు పింఛన్‌కోసం వెళ్లి ఎండ వేడిమికి మృతిచెందారు. దీంతో చంద్రబాబుపై వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగులు శాపనార్థాలు పెడుతున్నారు. ఎన్నికల్లో చంద్రబాబుకు మా తడాఖా చూపిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. జగన్‌ను మళీ సీఎం చేసుకుంటామన్నారు.



గుత్తిలో పింఛన్ కోసం సచివాలయం వద్ద ఎదురు చూస్తున్న వృద్ధులు

కళ్లు కనపడవు



వృద్ధురాలిని. ఆపై కళ్లు కూడా సరిగా కనపడవు. ఉదయాన్నే వలంటీర్లు వచ్చి తలుపుతట్టి మరీ పింఛన్ చ్చేవారు. ఇప్పుడు సచివాలయానికి వెళ్లి పింఛన్ ఎలా తెచ్చుకోవాలి. మా లాంటి వారు ఉంటారన్న విషయం చంద్రబాబుకు తెలియదా. మాపై ఎందుకంతా కోపం. ఓట్లు వేయమని తెలుసుకుని ఇలా చేస్తావా. భర్త చనిపోయాడు, కొడుకు వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో ఉంటున్నాడు. నన్ను ఎవరు సచివాలయానికి తీసుకెళ్లి పింఛన్ ఇప్పిస్తారు.

– నారాయణమ్మ, తాడిపత్రి

ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



మహిళలను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి



ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్/రూరల్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. గన్నెవారిపల్లె, బిందెలకాలనీలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను సీఎం, మిమ్మల్ని ఎమ్మెల్యేగా చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, జెడ్పీటీసీ రమణమ్మ, ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, ప్రభాకర్, గండం పరమేష్, పుల్లారెడ్డి, శ్రీరాములు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్ నగర్, హరిజనవాడలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, జిల్లా కార్యదర్శి అరిఫా, నాయకులు అకుల నాగిరెడ్డి, మనోజ్‌కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తారు విందుకు హాజరు

తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఉన్న గౌసియా మసీద్‌లో గురువారం వైఎస్సార్‌సీపీ కాలనీ ఇన్‌చార్జ్ ప్రదీప్‌రెడ్డి ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. ముస్లి మత పెద్దలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ఏపీ సీడ్స్ డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ముస్లింలు అస్లాం అభిషాబ్, భాషాజాన్, శిలార్ వలి, ఖాసీంఖాన్, మైనుద్దీన్, గౌస్, షాదీక్, మస్తాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డి కలిసిన వలంటీర్లు

తాడిపత్రి రూరల్: పట్టణంలోని పోరాట కాలనీకి చెందిన పలువురు వలంటీర్లు గురువారం ఎమ్మెల్యే పెద్దారెడ్డిని కలిసి పార్టీ విజయం కోసం పనిచేస్తామని తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయానికి వచ్చిన వలంటీర్లు ఉద్యోగానికి రాజీనామా చేశామని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని ఎమ్మెల్యేకు వివరించారు.

మీ వీరాను ఆశీర్వదించండి



వేములపల్లిలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వీరాంజనేయులు

- జగన్ నోట.....వీరా మాట
- శింగనమల అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

యల్లనూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం శ్రీకాళహస్తిలో స్వయాన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. ఈ టిప్పరు డ్రైవరే, రాష్ట్రంలోని మొత్తం డ్రైవర్లందరి తరుపున రేపు అసెంబ్లీలో మాట్లాడబోతున్నారు అంటూ.. వీరా గురించి సీఎం సభలో ప్రస్తావన తెచ్చారు. గురువారం యల్లనూరు మండలంలోని వేములపల్లి, విజయనగరం, బాగ్యనగరం, నిట్టూరు, మేడికుర్తి, పెద్దమల్లేపల్లి, పి.యం.కొండాపురం, తిరుమలాపురం గ్రామాల్లో శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ నాయకుడు రమణారెడ్డిలు ప్రచారం చేశారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నవరత్నాలు, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా, నాడు నేడు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ తదితర పథకాల కోసం రూ.కోట్లు ఖర్చు చేసి నూతన భవనాలు నిర్మించారన్నారు. మోసకారి చంద్రబాబు మాటలను నమ్మొద్దన్నారు. ఇంటి ముంగిటే పింఛన్ అందుకోవాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలని పింఛన్‌దారులకు సూచించారు. పింఛన్ అందజేయకుండా వలంటీర్లను అడ్డుకున్న చంద్రబాబుకు వృద్ధులు, దివ్యాంగుల గోడు తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, తిరుమలాపురం సర్పంచ్ రామాంజులరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కిరణ్, యల్లనూరు ఎంపీటీసీ తిమోతి, వేములపల్లి, వెన్నపూసపల్లి సచివాలయ కన్వీనర్లు ప్రతాప్‌రెడ్డి, పెద్దిరెడ్డి, నాయకులు యోగానందరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జయరామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్రరెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 7.30 గంటల నుంచి మండలంలోని ఇల్లూరు, ముంటిమడుగు, ఎం.కొత్తూరు, ఎం.కొత్తపల్లి, రామ్ దాస్ పేట, అంకంపేట, శిరివరం, గుడ్డాలపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



గుత్తి మండలం బాచుపల్లిలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వైవీఆర్



గుంతకల్లులో స్కూటర్ మెకానిక్‌లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



పామిడి: ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవెంకట్రామిరెడ్డి

గుంతకల్లుటౌన్: గుంతకల్లు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరుతున్నారు. గుంతకల్లు పట్టణానికి చెందిన టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ పట్టణ, మండల అధ్యక్షులు షేక్షావలి, అల్తాఫ్ ఆధ్వర్యంలో 15 మంది మెకానిక్‌లు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారిలో సత్తార్, చాంద్‌బాషు, బాబా ఫక్రుద్దీన్, శర్మస్, రాజు, పవన్, భాస్కర్, శరణ, యూసుఫ్, ఎండీ.బాబా తదితరులు ఉన్నారు. అలాగే పట్టణంలోని మోదినాబాద్, హంపయ్యకాలనీ, ఒకటోవార్డుకు చెందిన 20 మంది యువకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం.నజీర్, కర్ణ, గులామ్, శివ, అలీ, ఎర్రిస్వామి, తోసిఫ్, కిరణ్, మనోహర్, వీరేష్, కిరణ్, అన్వేష్, ప్రవీణ్, రాయప్ప, నజీర్ చైతన్య, లాలూ, దాదా ఉన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వైవీఆర్ సూచించారు.

గుత్తి రూరల్: మండలంలోని బాచుపల్లి గ్రామం జంగాల కాలనీకి చెందిన 30 మంది ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామంలోని జంగాల కాలనీకి చెందిన కల్యాణం సుంకన్న, డొక్కా సుంకయ్య, టి.లక్ష్మన్న, చింతలూరు కదిరప్ప, మధు ఎల్లయ్య, ముగ్గ నడిపన్న, ముగ్గ గుర్రప్ప, సురేష్, జయన్నతో పాటుగా 20 మంది వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి.శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కర్లకుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తుండటంతో ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణమోహన్‌నాయుడు, వడ్డే శ్రీనివాస్, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్, నాయకులు గురుప్రసాద్‌యాదవ్, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, లాలూనాయక్, బ్రహ్మకుమార్, గంగరాజు. హరికృష్ణ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కోరారు. స్థానిక బొడ్రాయి వద్ద బీబీఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో వారి స్వగృహ ఆవరణంలో పవిత్ర రంజాన్ మాసంలో భాగంగా గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. పామిడిలో ఇంటిపన్నుల తగ్గింపుతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పామిడిని అభివృద్ధి పథంలో పయనింపజేసిన తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలుపించాలని అభ్యర్థించారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, ఎల్లో మీడియా, టీడీపీ కోవర్టు నిమ్మగడ్డ రమేష్ కుటిలయత్నం పింఛన్‌దారుల పాలిట శాపంగా మారిందన్నారు. పేకాట క్లబ్‌ల ఏర్పాటు, వసూళ్ల దందాకు పాల్పడే గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ అంటే సొంతపార్టీతో పాటు నియోజకవర్గ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, బీబీఎస్ బ్రదర్స్, పార్టీ ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, మాజీ కౌన్సిలర్ బీ రుక్మాన్, మండల నాయకులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

యాడికి: తండ్రి మందలింపుతో మనస్తాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... యాడికి మండలం చిక్కేపల్లికి చెందిన విజయభాస్కరరెడ్డి, కళావతమ్మ దంపతులకు ప్రవీణ్‌కుమార్ (23) ఏకైక సంతానం. పదో తరగతి వరకూ చదువుకున్న ప్రవీణ్‌కుమార్ వ్యవసాయంలో తండ్రికి చేదోడుగా ఉంటున్నాడు. ఈక్రమంలో గురువారం మధ్యాహ్నం మెడలోని బంగారు గొలుసు కనిపించకపోవడంతో ప్రవీణ్‌కుమార్ పలుచోట్ల వెదికాడు. అయినా ఫలితం దక్కలేదు. విషయం తెలుసుకున్న తండ్రి. కుమారుడిని మందలించాడు. విలువైన నగ ధరించినప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిందంటూ హితవు పలికాడు. దీంతో మనస్తాపం చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి... ఇంట్లోని విషపు గుళికలు మింగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న కుమారుడిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే తాడిపత్రిలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక ప్రవీణ్‌కుమార్ మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలకు అంతులేకుండా పోయింది. ఘటనపై సీఐ నాగార్జునరెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం

యాడికి: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ జాన్సన్ అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తాడిపత్రి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించుకుని మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంను చేసుకుందామన్నారు. గురువారం మండలంలోని వేములపాడులో క్రైస్తవులతో కలిసి జాన్సన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో క్రైస్తవులు జోయల్ గణేష్, జాషువా, వినోద్, ప్రతాప్, నరేంద శ్రీరాములు, పక్కీరప్ప, హనూక్ కిట్టు, పోతురాయి, శేఖర్, యేసయ్య, కనకయ్య, సాలేమాను పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహాల ప్రతిష్ట

పామిడి: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం భక్తుల ఆధ్వర్యంలో నవగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పాలిసెట్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

తాడిపత్రిటౌన్: పాలిసెట్ ప్రవేశ పరీక్ష కోసం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్రకుమార్ గురువారం తెలిపారు. శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తామన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

గార్లదిన్నె: మండలంలోని కనంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు గురువారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ

తాడిపత్రిరూరల్: పట్టణంలోని రజకపేటలో ఉంటున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు డీవీ కుమార్‌ను ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం తోటలో అదుపు తప్పి కిందపడటంతో ఆయన గాయపడ్డారు. ఆయన ఇంటికి వెళ్లిన హర్షవర్ధన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో అక్రమంగా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుడి నుంచి 12 క్వార్టర్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామన్నారు.

బైక్ బోల్తా–ఒకరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని కర్నూలు రోడ్డులో కుక్క అడ్డురావడంతో గురువారం బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో రంజిత్ అనే యువకుడు గాయపడ్డాడు. గాయపడిన అతడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

బాల్యవివాహాలు అనర్థదాయకం

గుత్తి: బాల్యవివాహాలు అనర్థదాయకమని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఢిల్లీశ్వరి, ఎస్ఐ నబీ రసూల్ అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆర్డీటీ, ఐసీడీఎస్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలు అరికడదాం–ఆడ బిడ్డలను కాపాడుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓ రుద్రాక్ష, ఆర్డీటీ ఏటీఎల్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

యాడికి: ప్రశాంత ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలూ సహకరించాలని ఎంపీడీఓ సావిత్రి, యాడికి యూపీఎస్ సీఐ నాగార్జునరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ఎంపీడీఓ సమావేశ భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

గుంతకల్లు రూరల్: ఓటు హక్కు విలువ, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని డివిజన్ నోడల్ ఆఫీసర్ బి.రాజ్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక వైకేపీ కార్యాలయంలో గ్రామ సంఘం లీడర్లు, యానిమేటర్లకు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరి, వెలుగు ఏపీఎం వీరాస్వామి, ఎంఈఓ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు భూమిపూజ

పామిడి: మండలంలోని దిబ్బసానిపల్లి, వంకరాజుకాలువ గ్రామంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్మించబోయే అంగన్‌వాడీ కేంద్రాలకు గురువారం భూమిపూజ నిర్వహించారు. ఆ సంస్థ సౌజన్యంతో రూ.17 లక్షలతో నిర్మించనున్న భవనాలకు గుత్తి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఢిల్లీశ్వరి, ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సంయుక్తంగా వారి చేతులమీదుగా భూమిపూజ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఇంజినీరు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి కోడ్ వర్తించదా?

యల్లనూరు: ఎన్నికల నియమావళి టీడీపీకి వర్తించదా అని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. పీఎం కొండాపురం గ్రామంలో విద్యుత్ స్తంభానికి టీడీపీ జెండా రెపరెపలాడుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల కోడ్ నియమావళి ఎవరూ ఉల్లంఘించకుండా చూడాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

'ఇన్‌చార్జ్ పీఓపై చర్యలు తీసుకోవాలి'

గుంతకల్లు రూరల్: కేజీబీవీ విద్యాసంస్థలను సక్రమంగా నిర్వహించని ఇన్‌చార్జ్ పీఓ వరప్రసాద్‌పై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కేజీబీవీని సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులు వినోద్, వెంకట్ నాయక్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు గత 7, 8 నెలలుగా నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు.